రఘుపతి వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సుహాసిని

రైతు ఆత్మహత్యపై అదనపు కలెక్టర్ విచారణ

రఘుపతి మృతికి కారణాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన

బచ్చన్నపేట, మార్చి 27 : మండలంలోని పడమటికేశ్వాపూర్‌కు చెందిన రైతు రఘుపతి భూ సమస్యతో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన నేపథ్యంలో మృతికి గల కారణాలపై అదనపు కలెక్టర్ సుహాసిని బుధవారం క్షేత్రస్థాయిలో విచారణ జరిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రఘుపతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. భూమి వివరాలపై సర్వే చేయించి, రికార్డులో నమోదు కాని వివరాలను సేకరించారు. ఎందుకు పట్టాదారు పాస్ పుస్తకం రాలేదనే విషయమై తహసీల్దార్ విశాలాక్షితో చర్చించారు. అనంతరం సుహాసిని మాట్లాడుతూ రైతు మృతికి గల కారణాలపై కలెక్టర్‌కు సమగ్ర నివేదిక అందిస్తామన్నారు. డీఐ నూకరాజు, ఆర్ఐ మున్వరుల్లా, ఎంసీ రవీందర్, రఘుపతి కుటుంబ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

60 ఏళ్లుగా సాగు చేస్తున్నా..

- నేటికీ పట్టా ఇవ్వని రెవెన్యూ అధికారులు
- కొన్నెలో వృద్ధ రైతు ఆవేదన

మాట్లాడుతున్న రైతు పోశయ్య

బచ్చన్నపేట, మార్చి 27 : ఆరు దశాబ్దాలుగా భూమిని సాగు చేస్తున్నా నేటికీ పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వకపోవడంతో సంక్షేమ పథకాలు అందడం లేదని ఓ రైతు ఆవేదన చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన పాకాల పోశయ్య సర్వే నంబరు 161, 162 లోని నాలుగెకరాల భూమిలో 60ఏళ్లుగా పంటలు సాగు చేస్తున్నాడు. పట్టాదారు పాస్‌పుస్తకం కోసం ఏళ్లతరబడి రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఇవ్వడం లేదు. గతంలో వీఆర్‌వోలకు సమస్యను వివరిస్తే రూ.4లక్షలు ఇస్తేనే పట్టా చేస్తామని చెప్పారని, ఆర్థిక స్థోమత లేని నేను అంత డబ్బు ఇవ్వలేక పోయానని బాధితుడు పోశయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ నేపథ్యంలో గుర్తు తెలియని వ్యక్తులు తన భూమిలో ఇటీవల కనీలు పాతి నన్ను చంపేస్తానని బెదిరిస్తున్నారని వివరించాడు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తనకు న్యాయం చేయాలని పోశయ్య విజ్ఞప్తి చేశాడు.

అమెరికాలో వీఎస్సార్‌నగర్ వాసి మృతి

మహేశ్ (ఫైల్)

బచ్చన్నపేట, మార్చి 27 : అమెరికాలో ఉంటున్న మండలంలోని వీఎస్సార్‌నగర్‌కు చెందిన వ్యక్తి గుండెపోటుతో మంగళవారం రాత్రి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. వీఎస్సార్‌నగర్‌కు చెందిన చిట్టోజు ప్రమీలామదనాచారి దంపతులకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. వీరిలో పెద్ద కుమారుడు మహేశ్(34) రెండు దశాబ్దాల క్రితం హైదరాబాద్‌లోని నాగారంలో స్థిరపడ్డారు. అక్కడి నుంచి ఏడాదిన్నర క్రితం మహేశ్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా ఎదిగి అమెరికాలోని జార్జియాలో విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం మహేశ్‌కు గుండెపోటు రావడంతో దవాఖానకు తరలిస్తుండగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతదేహాన్ని అతడి స్వగ్రామమైన వీఎస్సార్‌నగర్‌కు తరలించేందుకు ఐదు రోజులవుతుందని అక్కడి అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా మృతుడికి భార్య రాధ, నాలుగేళ్ల కుమారుడు ఉన్నారు. అమెరికాలో స్థిరపడి ఉన్నత స్థితికి ఎదుగుతున్న మహేశ్ అకాల మృతి స్థానికులతోపాటు కుటుంబ సభ్యులను కలిచి వేసింది. మహేశ్ మృతికి మాజీ సర్పంచ్ కోనేటి స్వామి ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

పేదింటి పెళ్లికి పుస్తెమట్టెలు అందజేత

వధువుకు పుస్తెమట్టెలు అందిస్తున్న కోనేటి స్వామి

బచ్చన్నపేట, మార్చి 27 : మండలంలోని వీఎస్సార్‌నగర్‌కు చెందిన స్వర్గీయ కొమురయ్య, కలవ్వ దంపతుల రెండో కుమార్తె శ్రీవాణి వివాహం బుధవారం మండల కేంద్రంలోని శ్రీనిధి గార్డెన్స్‌లో జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కోనేటి స్వామి వాణిశ్రీ దంపతులు తనవంతుగా వధువుకు పుస్తెమట్టెలు అందించారు. పేద వర్గాలకు సాయం చేయడంలో ఉన్న ఆత్మ సంతృప్తి కోట్ల ఆస్తి ఉన్నా కలుగదన్నారు. అందుకే తనవంతుగా పేదలకు సాయం చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో కళ్యాణం అనసూర్య, చవాన్ నరేశ్, యాదగిరి, సోమిరెడ్డి, అన్వర్, ధనుంజయ్, నరేశ్, శ్రీకాంత్, సాయి, మహేశ్, అభిలాష్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★HNK లగ్జరీ ఎంటర్ ప్రైజెస్ వెయ్యి స్తంభాల గుడి ప్రక్కన Air Coolor & ఫర్నిచర్ షాపులో పని చేయడానికి సెల్స్ గర్ల్స్, సెల్స్ బాయ్స్, సూపర్ వైజర్, హెల్పర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర:9347881523.
NTW-321500

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-323227

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

సీఎమ్మార్ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

- ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయాలి
- రైస్‌మిల్లర్లతో సమీక్షలో కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

మిల్లర్లతో సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, మార్చి 27 : గత వానకాలం సీజన్‌కు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎమ్మార్) లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తోపాటు జిల్లాలోని రైస్ మిల్లర్లతో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా సీఎమ్మార్ లక్ష్యాలపై వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాయిల్డ్, రా రైస్ మిల్లర్లు వారికి కేటాయించిన రోజువారీ లక్ష్యాన్ని పూర్తి చేయాలని కోరారు. వానకాలం (2023-24) సీజన్‌కు సంబంధించి సీఎమ్మార్ లక్ష్యం 21శాతంగా ఉందని పేర్కొన్నారు. అలాగే ఈ సీజన్‌లో 80,864 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి జరుగుతుందని తెలిపారు. ఇందులో సీఎమ్మార్ లక్ష్యం 54,179 మెట్రిక్ టన్నులు కాగా, ఇందులో 11,350 మెట్రిక్ టన్నుల రైస్ డెలివరీ పూర్తయిందని పేర్కొన్నారు. మిగిలిన లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా మిల్లర్లను ఆదేశించారు. ఇందులో అలసత్వం వహించే మిల్లర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మరోవైపు రైస్‌మిల్లర్లు అవసరమైన గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రోజారాణి, సివిల్ సప్లై డీఎం ప్రసాద్, డీటీ శ్రీనివాస్, దేవా, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు బెలిదె వెంకన్న, పజ్జూరి జయహరి, శ్రీధర్ పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి : కలెక్టర్

వేసవిలో జిల్లాలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. బుధవారం కలెక్టరేట్ నుంచి జిల్లాలోని అన్ని మండలాల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తాగునీరు, ఉపాధి హామీ పనులు, స్కూల్ యూనిఫామ్స్, ఎస్సీఎం వంటి పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పనిచేయని చేతి పంపులను మరమ్మతు చేయించాలని, ప్రైవేట్ బావులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. నర్మెట, తరిగొప్పుల, పాలకుర్తి, దేవరుప్పుల మండలాలపై దృష్టి పెట్టాలన్నారు. తాగునీటి సమస్య రాకుండా మిషన్ భగీరథ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎస్డీఎఫ్ కింద నియోజకవర్గానికి రూ.కోటి వరకు తాగునీటి వనరుల కోసం ప్రభుత్వం మంజూరు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఉపాధిహామీ పనుల్లో గ్రామ పంచాయతీకి 200 మంది కూలీలు పాల్గొనేలా ఈజీఎస్ అధికారులు ప్రణాళిక రూపొందించాలన్నారు. పనులకు హాజరయ్యే ఎస్సీ, ఎస్టీ కూలీల సంఖ్య నమోదు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం స్కూల్ యూనిఫామ్స్ స్వయం సహాయక సంఘాల ద్వారా కుట్టించాలని తెలిపారు. పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, శ్మశాన వాటికలు, సెగ్రిగేషన్ షెడ్లు, నర్సరీలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను ప్రతి బుధవారం పంచాయతీ కార్యదర్శులు పరిశీలించాలని ఆయన కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, డీఆర్డీవో మొగులప్ప పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్‌బాషా

జనగామ రూరల్, మార్చి 27 : అర్హులైన ప్రతిఒక్కరూ ఓటు హక్కు పొందడంతోపాటు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రలోభాలకు లొంగకుండా యువత ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు. భావి భారత పౌరులుగా ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలన్నారు. తాను ఓ సామాన్య కుటుంబం నుంచే ఈ పోటీ ప్రపంచంలోకి వచ్చి పోరాడి గెలిచానని షేక్‌రిజ్వాన్‌పాషా అన్నారు. జడ్పీ సీఈవో అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలన్నారు. వరంగల్‌లోని నిట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆనంద్‌కిశోర్‌కోలా, కళాశాల డైరెక్టర్ విజయపాల్‌రెడ్డి, స్వీప్ నోడల్ అధికారి వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

నర్సరీల్లోని మొక్కలను సంరక్షించాలి

జనగామ రూరల్, మార్చి 27 : వేసవి దృష్ట్యా గ్రామాల్లోని నర్సరీల్లోని మొక్కలను సంరక్షించాలని డీఆర్డీవో మొగులప్ప అధికారులను ఆదేశించారు. బుధవారం పెంబర్తిలోని నర్సరీ, ఉపాధి హామీ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. మొగులప్ప మాట్లాడుతూ మొక్కలు ఎండిపోకుండా ప్రతిరోజూ నీరు పట్టాలన్నారు. వచ్చే హరితహారం వరకు వీటిని సిద్ధం చేయాలన్నారు. ఉపాధిహామీ పని ప్రదేశాల్లో వసతులు కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉప్పుగల్లు సంపత్‌కుమార్, పీవో వీరన్న, సీసీ సతీశ్, ఈసీ మాధవరెడ్డి పాల్గొన్నారు.

రుణాలను సకాలంలో చెల్లించాలి

బచ్చన్నపేట, మార్చి 27 : మహిళా సంఘాల సభ్యులు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని ఏపీఎం కొత్తపల్లి నాగేశ్వర్‌రావు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు చైతన్య అధ్యక్షతన ఈసీ సమావేశం నిర్వహించారు. నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ గ్రామైక్య సంఘాలు, వీవోఏలు అంకితభావంతో పని చేయాలని కోరారు. రుణాలను రికవరీ చేయడంలో సిబ్బంది ముందుండాలన్నారు. ఎన్‌పీఏతోపాటు బ్యాంకు లింకేజీలు వంద శాతం ఉండాలన్నారు. కార్యక్రమంలో సీసీలు కందుల నర్సింహులు, సత్యనారాయణ, తిరుమల, విజయలక్ష్మి, మండల సమాఖ్య పాలకవర్గ సభ్యులు విజయశాంతి, లత, లలిత, శమీన్, సమాఖ్య అకౌంటెంట్ బంటు రవి, ఆపరేటర్ కర్రె నవీన్ పాల్గొన్నారు.

'మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం'

బచ్చన్నపేట, మార్చి 27 : మండలంలోని పడమటికేశ్వాపూర్‌కు చెందిన రఘుపతి కుటుంబానికి అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డితోకలిసి బుధవారం మృతుడి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. రఘుపతి భూ సమస్యలతో ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. దీనిపై ప్రభుత్వం విచారణ జరిపి న్యాయం చేస్తుందన్నారు. రఘుపతి కుమార్తెల చదువు కోసం తనవంతు సాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు శివరాజ్‌యాదవ్, జంగిటి విద్యానాథ్, పరశురాములు, ఎల్లయ్య, రమేశ్, మసూద్, జంగిటి నరేశ్, నిడిగొండ శ్రీనివాస్, చెరుకూరి శ్రీనివాస్, బందారపు క్రాంతికుమార్ పాల్గొన్నారు.

'నమస్తే తెలంగాణ' వీరాభిమాని మల్లయ్య మృతి

మృతుడి కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ శ్రేణుల పరామర్శ



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రాసోటి మల్లయ్య (ఫైల్)

దేవరుప్పుల, మార్చి 27: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో పాటు నమస్తే తెలంగాణ పత్రిక అంటే ఎంతో ఇష్టపడే మండలంలోని కడవెండికి చెందిన రాసోటి మల్లయ్య(85) అనారోగ్యంతో బుధవారం కన్నుమూశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితేనే మన బతుకులు బాగుపడుతాయని ఉద్యమ సమయంలో మల్లయ్య నిత్యం ప్రజలతో చెప్పేవారు. నమస్తే తెలంగాణ పత్రిక ఆవిర్భావం నుంచి తుదిశ్వాస విడిచే వరకూ అధ్యయనం చేసేవారు. ప్రతిరోజూ ఉదయాన్నే కడవెండికి వచ్చి పత్రికను అసాంతం చదివి నలుగురికి చెప్పేవారు. బీఆర్ఎస్ పాలనలో నాడు సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను నిరంతరం ప్రజలకు అవగాహన కల్పించేవారు. కేసీఆర్ పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని చెబుతూ అందరికీ స్ఫూర్తినిచ్చిన మల్లయ్య మృతితో స్థానికంగా విషాదం అలుముకుంది. మల్లయ్య పార్థివదేహం వద్ద కుటుంబ సభ్యులు 'నమస్తే తెలంగాణ' పత్రికను ఉంచి నివాళులర్పించారు. మృతదేహంపై బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు తాటిపల్లి మహేశ్ గులాబీ జెండా కప్పి సంతాపం తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులను సొసైటీ వైస్ చైర్మన్ నక్క రమేశ్, నాయకులు దుబ్బాక రత్నాకర్‌రెడ్డి, కాశబోయిన నగేశ్, కడవెండి మాజీ సర్పంచ్‌లు సుడిగెల హనుమంతు, జరుపుల బాలూనాయక్, దరగాని రాములు, ఏరువ రఫేల్‌రెడ్డి, మైనాల బక్కాజీ, మునగాల లక్ష్మీనారాయణ, దుక్కిడి రాజు, మైనాల కిష్టయ్య, వీరయ్య, మైసారావు, రాంనర్సయ్య, భాస్కర్, మల్లాజీ, సంపత్, వెంకటయ్య, కుమార్, నాగన్న పరామర్శించారు.

పాలకుర్తిలో ఉత్సాహంగా 5కే రన్

హాజరైన ఏసీపీ నర్సయ్య, అధికారులు

5కే రన్‌లో పాల్గొన్న ఏసీపీ అంబటి నర్సయ్య, అధికారులు

పాలకుర్తి, మార్చి 27: ఓటు హక్కున్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరుతూ వివిధ శాఖల అధికారులు బుధవారం మండల కేంద్రంలో 5కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, తహసీల్దార్ వెంకటేశం మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్లను చైతన్యపర్చేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనదని, 18ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. మే13న పార్లమెంటు ఎన్నికలు జరుగనున్నందున ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ మహేందర్‌రెడ్డి , పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల ఎస్సైలు సాయి ప్రసన్నకుమార్, ప్రవీణ్‌కుమార్, చెన్నకేశవులు, ఎంపీడీవో రాములు, నియోజకవర్గంలోని వివిధ పార్టీల ప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

ఓటు అవగాహన ర్యాలీ

జనగామ చౌరస్తా, మార్చి 27 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ నుంచి బస్టాండ్ వరకు బుధవారం ఓటు అవగాహన ర్యాలీని స్వీప్ నోడల్ అధికారి వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీవో కొమురయ్య హాజరై జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది వజ్రాయుధమని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పుర ప్రముఖులు, యువకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కడియంను కలిసిన నాయకులు



భారతమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కడియం శ్రీహరి

రఘునాథపల్లి, మార్చి 27: మండలంలోని కోడూరుకు చెందిన పలువురు నాయకులు స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని బుధవారం హనుమకొండలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వర్షాకాలంలో వరదలొస్తే కోడూరు పెద్ద వాగు దాటడం కష్టంగా ఉంటుందని స్థానికులు ఎమ్మెల్యే కడియం దృష్టికి తెచ్చారు. దీని నివారణకు పైపులైన్ వేయాలని, గ్రామాభివృద్ధికి సహకారం అందించాలని కోరగా ఎమ్మెల్యే కడియం సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

లింగాలఘనపురం, మార్చి 27 : మండలంలోని వనపర్తికి చెందిన మాజీ సర్పంచ్ ఉంగరాల శ్రీధర్ తల్లి భారతమ్మ, నేలపోగులలో చేర బుడ్డి ఆగారెడ్డి, మరాఠి సత్తమ్మ ఇటీవల మృతి చెందారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం ఆయా కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, నాయకులు దూసరి గణపతి, వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, దూసరి ఉపేందర్, ఆంజనేయులు, కృష్ణారెడ్డి, వెంకన్న, సంపత్, పోకల శంకరయ్య, గవ్వల మల్లేశం, మద్దూరి శ్రీను, వంచ నర్సిరెడ్డి, బుషిగంపల ఆంజనేయులు, ప్రభాకర్‌రెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

లింగాలఘనపురం, మార్చి 27 : మండలంలోని కుందారం-పాలకుర్తి రహదారిలో చీటూరు వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా మోతెకు చెందిన మేకల నాగరాజు బైక్‌పై వస్తుండగా, చీటూరు సమీపంలో దేవరుప్పుల మండలం మాదాపురం పెద్ద తండాకు చెందిన సందీప్ బైక్‌పై అతివేగంగా వస్తూ ఢీ కొట్టాడు. ఇద్దరికీ తీవ్రగాయాలు కావడంతో హైదరాబాద్‌లోని దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘటనా స్థలంలో బాధితులు

ఇసుక ట్రాక్టర్లను చూపుతున్న ఎస్సై సాయి ప్రసన్నకుమార్

మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్

పాలకుర్తి, మార్చి27: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను బుధవారం పోలీసులు సీజ్ చేశారు. ఎస్సై సాయి ప్రసన్నకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ముత్తారం వాగు, దద్దేపల్లి గ్రామాల నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేశారు. అనంతరం కేసులు నమోదు చేశారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై సాయి ప్రసన్నకుమార్ హెచ్చరించారు.

వెంకటేశ్వరపల్లెలో వాహనాల తనిఖీ

చిల్పూరు, మార్చి 27 : మండలంలోని వెంకటేశ్వరపల్లె చౌరస్తాలో బుధవారం ఎస్సై రాజేందర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై జయకుమార్, హెడ్‌కానిస్టేబుల్ కుమారస్వామి సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు : ఏసీపీ నర్సయ్య

- ట్రాక్టర్ యజమానులకు కౌన్సెలింగ్
- దేవరుప్పుల వాగు పరిసరాల పరిశీలన



ట్రాక్టర్ ఓనర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఏసీపీ నర్సయ్య

దేవరుప్పుల, మార్చి 27: ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య అన్నారు. దేవరుప్పుల వాగుతో పాటు, కాశవాడ నుంచి అనుమతి లేకుండా ఇసుక రవాణా జరుగుతోందని కాంగ్రెస్ నాయకుల ఆరోపణలపై పోలీసులు స్పందించారు. బుధవారం దాదాసాహెబ్ కాలనీలో ట్రాక్టర్ ఓనర్లు, కాలనీ వాసులతో మాట్లాడారు. ఏసీపీ నర్సయ్య, పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి వాగులో ఇసుక తోడే ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ స్థానికంగా ఇసుక అవసరాలకు తహసీల్దార్ అనుమతి కావాలని, మట్టి, మొరం తరలింపునకు మైనింగ్‌శాఖ నుంచి అనుమతులు ఇస్తారన్నారు. వీటిని అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. కాశవాడలో 35 ట్రాక్టర్లున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వీటిలో అనేక ట్రాక్టర్లకు ఆర్‌సీలు, లైసెన్స్‌లు, ఇన్సూరెన్స్ లేదన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మైనర్లు ట్రాక్టర్లు నడుపుతున్నట్లు ఫిర్యాదులొస్తున్నాయని ఏసీపీ తెలిపారు. నిబంధనలు పాటించాలని, అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గంజాయి, గుట్కాలకు బానిసలు కావొద్దు..

నిషేధిత గంజాయి, గుట్కాలకు యువత అలవాటు పడొద్దని, వీటితో ఆరోగ్యం దెబ్బతింటుందని ఏసీపీ అంబటి నర్సయ్య తెలిపారు. ఎవరైనా వీటిని అమ్మినా, వినియోగించినా పోలీసుల దృష్టికి తేవాలని కోరారు. దేవరుప్పులలో గంజాయి, డ్రగ్స్ అమ్ముతున్నట్టు సమాచారం ఉందని, దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఆయన వెంట ఎస్సై చెన్నకేశవులు ఉన్నారు.

దేవరుప్పలలో వాహనాల తనిఖీ

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జనగామ-సూర్యాపేట రహదారిపై బుధవారం దేవరుప్పుల వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య, పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి నేతృత్వంలో వాహన చోదకులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. రూ.50వేల కంటే ఎక్కువ డబ్బుంటే వాటికి ఆధారాలు ఉండాలన్నారు. లేకుంటే నగదును సీజ్ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

తరిగొప్పుల, మార్చి 27: బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన తాళ్లపల్లి బక్కయ్య మంగళవారం తాటి చెట్టుపై నుంచి పడి మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి వెంటనే తరిగొప్ప